ట్యూషన్‌కు వెళ్లే అన్నకు బాయ్ చెబుతుండగా..

బిల్డింగ్ పై నుంచి కిందపడిన చెల్లి

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

చికిత్స పొందుతూ మృతి చెందిన చిన్నారి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9 : అప్పటి దాకా తన అన్నతో అల్లారు ముద్దుగా ఆడుకుంటున్న ఏడాది వయస్సు గల ఓ చిన్నారి.. తన అన్న ట్యూషన్‌కు వెళ్తుండగా బాయ్ చెప్పేందుకు ఎంతో ప్రేమతో ఆ చిన్నారి రెండవ అంతస్తు రూమ్ ముందు గ్రిల్స్ వద్దకు వచ్చింది. గ్రిల్స్ పట్టుకొని కింద ఉన్న అన్నను చూస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడి మృత్యువు ఒడిలోకి వెళ్లింది. ఈ సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకున్నది. ఎస్సై లావణ్య తెలిపిన ప్రకారం...సుభాష్‌నగర్ డివిజన్ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఎండీ నజీమ్, పర్వీన్ దంపతులకు నలుగురు సంతానం. కాగా, వీరు ఓ భవనంలో రెండో అంతస్తులో అద్దెకు ఉంటున్నారు. ఈనెల 8న సాయంత్రం ఆరేండ్ల పెద్ద కొడుకు అద్నాన్ ట్యూషన్ కు వెళ్తున్నాడు. ఇదే క్రమంలో సిద్ర ఆనం(సంవత్సరం) వయస్సు గల చిన్న కూతురు తన అన్నకు బాయ్ చెప్పేందుకు డోర్ ముందు ఉన్న గ్రిల్స్ వద్దకు వచ్చి కింద తన అన్నను చూస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు గ్రిల్స్ జారీ కిందపడింది. దీంతో గాయాలపాలైన చిన్నారిని హుటాహుటిన నగరంలోని నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ ఐసీయూలో చికిత్స పొందుతూ చిన్నారి ఆదివారం మృతి చెందింది. దీంతో ఆ కుటుంబంలో తీవ్ర దుఃఖాన్ని మిగిల్చింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జనార్దన్‌రావు హత్యకు ముందే ప్లాన్ చేశారా!

- డైరెక్టర్ పదవి కోరాలంటూ కీర్తితేజకు ఎవరైనా చెప్పారా..?
- ఇంత దారుణంగా చంపాల్సిన అవసరమేంటి..?
- డ్రగ్స్‌తో పాటు పలు కోణాల్లో పోలీసుల విచారణ

సిటీబ్యూరో/ఖైరతాబాద్, ఫిబ్రవరి 9(నమస్తే తెలంగాణ):ప్రముఖ పారిశ్రామికవేత్త, వెల్జాన్ గ్రూప్ అధినేత వెలమాటి చంద్రశేఖర జనార్దన్‌రావు హత్య కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి. జనార్దన్‌రావు (86)ను ఆయన మనువడు కిలారు కీర్తి తేజ(29) హైదరాబాద్ సోమాజిగూడలోని ఆయన ఇంట్లోనే అతి కిరాతకంగా హత్య చేశాడు. అసలు ఆ ఇంట్లో ఏం జరిగింది. పలు కోణాల్లో పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నది. మరోవైపు కీర్తితేజ డ్రగ్స్ తీసుకుంటారన్న సమాచారం నేపథ్యంలో ఆయన బ్లడ్‌శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు జరిగిన ఘటనల్లో ఎప్పుడూ ఇంత కిరాతకంగా చంపిన దాఖలాలు లేవని, ఒక వ్యక్తిపై ఎంత కసి ఉంటే ఈ రకంగా 73 సార్లు కత్తితో పొడిచి చంపుతారంటూ పోలీసులే చర్చించుకుంటున్నారు. కీర్తితేజ కత్తి ఇంట్లో నుంచే తీసుకున్నట్లుగా పోలీసులు చెబుతున్నప్పటికీ.. ఆయుధం వాడిన తీరుపై కూడా పోలీసులు సమాచారం సేకరిస్తున్నారు.

ఆ సమయంలో ఇంట్లో ఉన్నదెవరు..!

జనార్దన్‌రావు హత్య జరిగిన సమయంలో ఆ ఇంట్లో ఎవరెవరు ఉన్నారనే కోణంలో పోలీసుల దర్యాప్తు జరుగుతున్నది. కిలారు కీర్తి తేజ తన తాతను చంపేందుకు ముందు ఆయనతో గొడవ పెట్టుకున్నాడని, ఆ సమయంలో ఇంట్లో కీర్తితేజ తల్లి సరోజ కూడా ఉన్నట్లు తెలుస్తున్నది. జనార్దన్‌రావును చంపే సమయంలో అడ్డువచ్చిన తల్లిపై కూడా కీర్తితేజ దాడి చేశాడు. దీంతో ఆమెకు సుమారు 12 కత్తిపోట్లు పడ్డాయి. కేకలు విన్న వెంటనే వచ్చిన సెక్యూరిటీగార్డ్‌ను కూడా కీర్తితేజ చంపుతానని బెదిరించి పారిపోయినట్లుగా పోలీసుల విచారణలో తెలిసింది. కొన్నేళ్లుగా ఈ కుటుంబంలో ఆస్తుల విషయంలో గొడవలు ఉన్నాయని, జనార్దన్‌రావు కంపెనీలో వాళ్ల ఇంకో అమ్మాయి కొడుకు శ్రీకృష్ణను డైరెక్టర్‌గా నియమించడంతో కీర్తితేజకు కోపం వచ్చినట్లుగా కుటుంబసభ్యులు చెబుతున్నారు. కానీ కీర్తి తేజ పేరిట 4కోట్ల షేర్లను జనార్దన్‌రావు ట్రాన్స్‌ఫర్ చేశారు. అయినా డైరెక్టర్ పదవి కావాలంటూ తనను సరిగా చూడటం లేదంటూ కీర్తి తేజ ప్రతీరోజూ తాను ఒంటరిగా ఉంటున్న ల్యాంకోహిల్స్ ఫ్లాట్ నుంచి తన తాత ఇంటికి వచ్చి గొడవపడేవాడని తెలుస్తున్నది. కీర్తితేజకు డైరెక్టర్ పదవి కావాలని అడిగేలా ఉసిగొల్పిన వ్యక్తులెవరు..కుటుంబసభ్యులు కానీ, బయటవారు కానీ ఎవరైనా కీర్తితేజను డైరెక్టర్ కావాలని అడగమని చెప్పారా? పోలీసులు వెలిబుచ్చుతున్న సందేహాలివి. జనార్దన్‌రావుకు ముగ్గురు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. ఇది పూర్తిగా కుటుంబ వ్యవహారం కావడంతో ఇందులో ఎవరి ప్రమేయమేంటి? విచారణలో ఏం తేల్చనున్నారు?పంజాగుట్ట పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ కేసులో దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు.

మత్తులో చేశాడా..!

జనార్దన్‌రావు హత్య కేసుకు సంబంధించి కీర్తితేజ విషయంలో పోలీసులు మరో విషయంపై కూడా ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. కీర్తితేజకు డ్రగ్స్ అలవాటు ఉండటం వల్ల ఆయనను డిఅడిక్షన్ సెంటర్‌లో చేర్చి ట్రీట్‌మెంట్ ఇప్పించారు. కానీ మళ్లీ డ్రగ్స్ వాడుతుండటంతో జనార్దన్‌రావు సీరియస్ అయ్యారని పోలీసులు చెబుతున్నారు. అయితే కీర్తితేజ బ్లడ్ శాంపిల్స్ తీసుకుని ల్యాబ్‌కు పంపించామని అక్కడ నుంచి నివేదిక వచ్చాక వివరాలు తెలుస్తాయని వారు పేర్కొన్నారు. డ్రగ్స్ అయితే అతను ఏం డ్రగ్ వాడుతున్నాడు.. అతనికి సప్లై చేసిందెవరు. ఇది కూడా పోలీసులను తొలుస్తున్న ప్రశ్న. సమాజంలో పేరు ఉన్న జనార్దన్‌రావు మర్డర్ కేసు ప్రస్తుతం పోలీసులకు చాలెంజింగ్‌గా మారింది. వారు ఈ కేసును అతి త్వరగా ఛేదించి నిజాలు బయటపెట్టాలని చూస్తున్నట్లు తెలుస్తున్నది.

హుమాయూన్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో

కాల్పుల కలకలం

మెహదీపట్నం, ఫిబ్రవరి 9: ప్లాట్ విషయంలో జరిగిన గొడవ కారణంగా కాల్పులు జరిగినట్టు వార్తలు రావడం కలకలం సృష్టించింది. ఈ సంఘటన శనివారం రాత్రి హుమాయూన్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. హుమాయున్‌నగర్ పోలీసులు తెలిపిన ప్రకారం.. టోలిచౌకిలో నివసించే షేక్ అత్తర్ గోల్కొండలో నివసించే షకీల్‌ఖాన్ శనివారం రాత్రి ప్లాట్ విషయంలో గొడవ చోటుచేసుకున్నది. ఈ విషయంలో అత్తర్ ఇంట్లో ఈ సందర్భంగా షకీల్ కాన్‌పై దాడి చేసి కొట్టినట్లుగా, పోలీసులకు కాల్పులు జరిగినట్లుగా సమాచారం రావడంతో పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. విచారించగా.. కాల్పులు జరిగిన దాఖలాలు లేవని ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.

వ్యాపారి కిడ్నాప్ కేసులో ఏడుగురి అరెస్ట్

మల్కాజిగిరి, ఫిబ్రవరి 9: బంగారం వ్యాపారిని కిడ్నాప్ చేసిన కేసులో ఏడుగురు అరెస్ట్ అయిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. మందల రామ్‌చందర్ బంగారం వ్యాపారం చేస్తుంటాడు. నకిలీ పూత బంగారం తయారు చేస్తూ ఆ వస్తువులను వివిధ ఫైనాన్స్ సంస్థల్లో, వివిధ వ్యక్తుల చేత గిరి పెట్టిస్తున్న వ్యక్తి అయిన మందడ రాంచందర్ అనే వ్యక్తిని అతడి చేత మోసపోయిన వ్యక్తులు అయిన మెగవత్ విజయ్, పిట్టల అంజన్ కుమార్, డేవిడ్ సెబాస్టియన్, సందేపల్లి రవికిరణ్, కాంబ్లే విక్కి, రాచర్ల కుశాల్ సాయికుమార్లు కలిసి గురువారం రాత్రి రామచందర్‌ను బలవంతంగా ఇంటి దగ్గరి నుంచి తీసుకుపోయి ఎందుకు మమ్మల్ని మోసం చేశావు? అని బెదిరించారు. జరిగిన విషయం రామ్ చందర్ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి కిడ్నాప్‌కు గురైన రామచందర్‌ను విడుదల చేస్తూ కిడ్నాప్ చేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

కార్‌తో ఉడాయించిన డ్రైవర్‌పై కేసు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 9: పని చేస్తున్న సంస్థ యజమానికి టోకరా వేసి కారు తో ఉడాయించిన డ్రైవర్ మీద బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళితే.. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 3లో నివాసముంటున్న అనీశ్ మేడవరపు కారు రెంటల్ ఏజెన్సీని నడిపిస్తున్నారు. అతడి వద్ద గత కొంతకాలంగా నాగారపు వెంకటేశ్ అనే వ్యక్తి డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. డిసెంబర్ 18 నుంచి కారును తన వద్ద ఉంచుకున్న వెంకటేశ్ ఆఫీసుకు రావడం లేదు. ఈనెల 2న ఫోన్ చేసి తాను ఊరికి వెళ్తున్నానని చెప్పాడు. కారును తీసుకొచ్చి ఆఫీసులో పెట్టాలని, రావాల్సిన డబ్బులు అన్ని చెల్లించి వెళ్లాలని యజమాని అనీశ్ చెప్పినా పట్టించుకోకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. కార్‌లో ఉన్న జీపీఎస్ ట్రాకర్ ధ్వంసం చేశాడు. రెండు రోజుల కిందట కారు చివరి లొకేషన్ విజయవాడ సమీపంలో ఉన్నట్లు ఫాస్ట్ ట్యాగ్ ద్వారా తెలిసింది. దీంతో తమ సంస్థకు చెందిన కారుతో ఉడాయించిన వెంకటేశ్ మీద చర్యలు తీసుకోవాలని అనీశ్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గంజాయి కేసులో ఐదుగురి అరెస్టు

- గంజాయి సరఫరా చేస్తున్న హెచ్‌ఎంటీ ఉద్యోగి
- వేర్వేరు ప్రాంతాల్లో 239 కిలోల గంజాయి స్వాధీనం
- మరికొంత మందిపై కేసులు నమోదు

మహారాష్ట్రలో ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు

సయ్యద్ అబ్దుల్ రెహమాన్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 9(నమస్తే తెలంగాణ): తేలికగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల నుంచి కిందిస్థాయి ఉద్యోగుల వరకు గంజాయి అమ్మకాలు చేపడుతూ ఎక్సైజ్ పోలీసులకు చిక్కుతున్నారు. మంచి పేరున్న కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఉన్నా దురుద్దేశంతో డబ్బులు తేలికగా వస్తున్నాయనే నెపంతో గంజాయి సరఫరాకు దిగాడు ఓ ఉద్యోగి. ఈ క్రమంలోనే హెచ్‌ఎంటీ కంపెనీలో ఉద్యోగం చేస్తూ వస్తున్న జీతంతో ప్రవీణ్‌వర్మ భార్యాబిడ్డలతో సంతోషంగా ఉండాలని భావించకుండా అక్రమ మార్గంలో గంజాయి అమ్మకాలు చేపట్టి సొమ్ము చేసుకోవాలని చూసి ఎస్టీఎఫ్ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిన ఘటన ఆదివారం చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ నుంచి అల్వాల్‌కు వస్తున్న క్రమంలో ఎస్టీఎఫ్ టీం సీఐ వెంకటేశ్వర్లు తన బృందంతో కలిసి అనుమానం వచ్చి కారును నిలిపి తనిఖీలు చేపట్టారు. కారు డోరుతోపాటు బానెట్‌లో గంజాయి ప్యాకెట్‌లను దాచి ఉంచి తీసుకువస్తున్నట్లు కనిపెట్టిన పోలీసులు వాటిని బయటకు తీయగా.. పది కిలోల గంజాయి ఉన్నట్లు తేలింది. కారులోని ఇద్దరు డ్రైవర్లు తంగళ్ల శేఖర్, పి.అనిల్‌కుమార్‌లను అరెస్ట్ చేయడంతో పాటు కారును స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా చేసిన ప్రవీణ్‌వర్మ పరారీలో ఉన్నట్లు అతడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఇటీవల ప్రవీణ్‌వర్మ జూమ్‌లో కారు బుక్ చేసి ఏఓబీ ఆంధ్ర–ఒరిశా బార్డర్‌లోని అరకు వరకు కారులో వెళ్లాడని, అక్కడ పది కిలోల గంజాయిని కొనుగోలు చేసి కారులో నగరానికి తిరిగి వస్తున్న క్రమంలో మధ్యలోనే దిగిపోయి మరో డ్రైవర్‌కు కారును అప్పగించాడని పేర్కొన్నారు. పలుమార్లు గంజాయిని నగరానికి తీసుకొచ్చి అల్వాల్, బోయిన్‌పల్లి, మేడ్చల్ ప్రాంతాల్లో చిన్న ప్యాకెట్‌లుగా చేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిపారు. గంజాయిని పట్టుకున్న సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.వి. కమలహాసన్‌రెడ్డి, డీఎస్పీ భాస్కర్ అభినందించారు.

మహారాష్ట్రలో ఇద్దరు..

నగరంలోని పటాన్‌చెరులో పట్టుబడిన 220కిలోల గంజాయి కేసులో తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు పాత నేరస్థులను పటాన్‌చెరు ఎక్సైజ్ పోలీసులు మహారాష్ట్రలో అరెస్టు చేసి నగరానికి తీసుకువచ్చారు. పటాన్‌చెరు ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ పరమేశ్వర్‌గౌడ్ కథనం ప్రకారం... మహారాష్ట్రకు చెందిన చంద్రకాంత్ నారాయణ, అమర్ సంజయ్ కావాల్, దిలీప్ అగాడ కలిసి ఒడిశా ఏఓబి నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, పలు ప్రాంతాలకు రవాణా చేస్తుంటారు. ఈ క్రమంలో ఒడిశా–ఆంధ్రా సరిహద్దు ప్రాంతాల నుంచి డీసీఎం వ్యాన్‌లో 220కేజీల గంజాయిని హైదరాబాద్, పటాన్‌చెరు మీదుగా మహారాష్ట్రకు రవాణా చేస్తున్నారు. సమాచారం అందుకున్న పటాన్‌చెరు ఎస్‌హెచ్‌ఓ పరమేశ్వర్‌గౌడ్ తన బృందంతో కలిసి గత ఏడాది మార్చి 1న ముత్తంగి టోల్‌గేట్ వద్ద నిందితుల వాహనాన్ని పట్టుకున్నారు. అధికారుల రాకను ముందే గమనించిన ప్రధాన నిందితుడు దిలీప్ అగాడా, అతడి బావమరిది అమర్ సంజయ్ కావాల పోలీసుల నుంచి తప్పించుకుని పరారయ్యారు. కాగా, వ్యాన్ డ్రైవర్ చంద్రకాంత్ నారాయణను అదేరోజు అబ్కారీ పోలీసులు అరెస్టు చేసి, పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చేపట్టారు. కాగా, అబ్కారీ ఈడీ వి.బి.కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు పటాన్‌చెరు ఎక్సైజ్ పోలీసుల బృందం మహారాష్ట్రలోని సతాజర్ జిల్లాకు వెళ్లి పరారీలో ఉన్న దిలీప్ అగాడా, అతడి బావమరిది అమర్ సంజయ్ కావాలను అరెస్టు చేసి, ట్రాన్సిట్ వారెంట్‌పై ఆదివారం నగరానికి తీసుకువచ్చి న్యాయస్థానంలో హాజరుపరిచారు. నగరంలో తప్పించుకుని మహారాష్ట్రలో తలదాచుకున్న నిందితులను అరెస్టు చేసి తీసుకువచ్చిన పటాన్‌చెరు ఎక్సైజ్ పోలీసు బృందాన్ని ఈడీ కమలాసన్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌చందర్ అభినందించారు.

– డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని అబ్కారీ ఎస్టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ.లక్షల విలువ చేసే 9.28గ్రాముల ఎండీఎంఏ మత్తు పదార్థం, సెల్‌ఫోన్‌తోపాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అబ్కారీ పోలీసుల కథనం ప్రకారం... నగరానికి చెందిన సయ్యద్ అబ్దుల్ రెహమాన్ మూసారాంబాగ్ ప్రాంతంలో గత కొంత కాలంగా డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్నాడు. సమాచారం అందుకున్న ఎస్టీఎఫ్ బృందం మూసారాంబాగ్ ప్రాంతంలో సయ్యద్ అబ్దుల్ రెహమాన్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.లక్షల విలువ చేసే 9.28గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌తో పాటు ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకున్న వారిలో ఎస్టీఎఫ్ టీమ్–బి ఎస్ఐ బాలరాజు, యాదగిరి, ఆశిష్‌తో, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్‌పై దాడి

బీజేపీ నేత కొడుకుతోపాటు మరొకరి అరెస్ట్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 9: రోడ్డు మీద నిలబడి మద్యం సేవిస్తుండటంతో పాటు ఎందుకు గొడవ పడుతున్నారంటూ ప్రశ్నించిన టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన ఘటనలో బీజేపీ నేత కొడుకుతోపాటు మరో యువకుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. శ్రీకృష్ణానగర్‌లో నివాసం ఉంటున్న టి.ఈశ్వర్‌రావు నార్త్‌జోన్‌లో టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం అర్ధరాత్రి డ్యూటీ నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో కృష్ణానగర్ సీ–బ్లాక్ సమీపంలో రోడ్డుపై ముగ్గురు యువకులు నిలబడి గొడవ పడుతున్న విషయాన్ని ఈశ్వర్‌రావు గుర్తించాడు. దాంతో పాటు వారంతా రోడ్డుమీదనే మద్యం సేవిస్తుండటంతో ఈశ్వర్‌రావు బైక్‌ను ఆపి వారిని మందలించాడు. అర్ధరాత్రి రోడ్డమీద ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించాడు. అప్పటికే పీకలదాకా మద్యం సేవించిన సదరు యువకుల్లో ఇద్దరు ఈశ్వర్‌రావును దుర్భాషలాడారు. ఈశ్వర్‌రావు డయల్ 100కు కాల్ చేసేందుకు ప్రయత్నించగా.. ఓ యువకుడు ఫోన్ లాక్కున్నాడు. దీంతో ఫోన్‌ను వెనక్కి తీసుకునేందుకు యత్నించగా.. ఇద్దరు యువకులు కలిసి ఈశ్వర్‌రావుపై తీవ్రస్థాయిలో దాడి చేసి అక్కడి నుంచి పారిపోయారు. బాధితుడు ఈశ్వర్‌రావు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. రంగంలోకి దిగిన పోలీసులు నిందితులను పట్టుకున్నారు. ఈశ్వర్‌రావుపై దాడి చేసిన యువకులను యూసుఫ్‌గూడ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నేత కుంబాల గంగరాజు కొడుకు కుంబాల సాయితేజ(30), జంగం చెల్లారావు(35)లుగా గుర్తించారు. వీరికి బ్రీత్ అనలైజర్ పరీక్షలు చేయగా.. వారిద్దరూ మోతాదుకు మించి మద్యం సేవించినట్లు తేలింది. నిందితులపై బీఎన్ఎస్ 126(2), 115(2),292 రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★KS పెస్ట్ కంట్రోల్ టెర్మిట్:10 సం॥ల గ్యారెంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8686101598. NT-327477

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: శివ భక్తులందరికీ శివోహం శాస్త్రి ది బెస్ట్ ఆఫర్: కేదార్‌నాథ్, బదరీనాథ్‌తో కలిపి 10 జ్యోతిర్లింగాల యాత్ర 23 ఏప్రియల్ నుండి 21 రోజులు, 3Ac రైలు, Ac వాహనం, భోజన వసతులతో రూ. 55,000/- @ 9676637578. NT-329201

BUSINESS OFFER

★మెడికల్, జనరల్ Items Supply చేసుకోవడానికి interested గల ఇన్వెస్ట్‌మెంట్ పార్ట్‌నర్ కావలెను. 8106734546. NT-329010

★*JOSH 2025 DAYS* Opportunity for Multiple your investment, Earnings for all Men, Women, NRI's, Boys, Girls. Free Learn & Earn. Profit Deals @ Lands, Flats, Villas, Shops, All Currencies, Legal Gold Ornaments. SMS/Call: 8919835672. NT-327481

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326646

PLOT FOR SALE

★HMDA Open Plots @ Kothur, 3 Km. to Banglore Highway. Farm Plots (3, 6, 9 Gunta) with Luxury Resort, Close to RRR, Near Tupran. Contact: 9908623214. NT-327471

★ఆర్గానిక్ ఫార్మ్‌ల్యాండ్, నియర్ యాదగిరిగుట్ట for S.Y. 2,999/- available 5 గుంట, 10 గుంటలు 1/2 ఎకరా 1 ఎకరా మోర్ కాంటాక్ట్ డీటెయిల్స్... 6304274859. NT-326649

★RERA/HMDA Approved Plots at Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345. NT-326625

★Srisailam Highway DTCP / Rera / Bank Loan Fecelities Commercial / Residential 100 Feet Road Facing Ready to Construction Plots. Ph: 8247506883 / 6301885921. NT-329085

LEASE / RENT

★5 Floors Building Ladies Hostel sutbel @ Gowrishankar Colony, Rd.No. 10, Banjara Hills, Street No. 3, Hyd. 8142237799, 9701806246. NT-326650

WANTED

jobs Apply Now!

★సొంత కారు ఉండి, HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329207

★Rs. 10,000/- PM శాలరీ, వాచ్‌మ్యాన్ Cum సూపర్‌వైజర్ @ ఆమన్‌గల్ ఫంక్షన్ హాల్ కొరకు కావలెను (Hyd నుండి 60 కి.మీ.). ఇంటర్, 50 సం॥లోపు & రూమ్ వసతి. ఫోన్: 9441015605. NT-329061

★Wanted Marketing Associates/ Excutives/Telecallers for Sri Sai Suman Developers Earn Good income. 8247506883 / 6301885921. NT-329086

WANTED DRIVERS

★Required Heavy Licence Drivers for Logistics & Passanger Service @ TS State, Below 50Y, Sal: 20,000 + PF + Insurance + Pass, 8 Hrs. Ph: 9121359999. NT-329030

CHANGE OF NAME

★I Guduru Lavanya W/o. Guduru Srinivas R/o. H.No.1-7-12/1/b, Srinivasa Nagar Colony, Sree Bakery, Temple Alwal, Alwal, Hyderabad, Telangana. Pin Code-500010 have Changed my Name to GUDURU KAVITHA. NT-411809

★I, BHARAT KUMAR REDDY THUMMURI, S/o. SATYANARAYANA REDDY, R/o.H.No. 288, Plot No.202, Srinivasam, Road No.5B, Reddy's Avenue, Nizampet, Hyderabad-500090, Telangana. That my Son name is VISHRUT REDDY THUMMURI, & I intend to change my Son name as VISHAL KRISHNA REDDY THUMMURI (New name) My Son name changed as Vishal Krishna Reddy Thummuri, for Education Purpose. NT-327027

★I Thati Bharath Madhu Babu S/o. Thati Madhu Babu R/o 4-26/6/h/64, Gaddam Enclave Road No.7, Gurramguda, Hyderabad, Telangana - 501510 have changed my name to Thati Bharath. NT-41099

LOST

★I Kasi Siddartha Kumar, S/o. Late Kasi Bushanam R/o. H.No. S.R.T 705, Sanath Nagar, Hyderabad. I Lost My Original Registered Sale Deed Documents No. 26529/2018, when I went to Xerox Centre at Shadnagar. If any body found plz. Call: 9908369077 NT-329086

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 | ఉప్పల్, తార్నాక : 9182777209 | అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126

మల్కాజిగిరి, E.C.I.L: 9182777125 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777808 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

వైద్యురాలికి వేధింపులు

- ఫోన్ నంబర్‌ని బ్లాక్ చేసినా.. డాక్టర్‌ను సతాయిస్తున్న మానసిక రోగి
- ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు

వెంగళరావునగర్, ఫిబ్రవరి 9: అతడి పిచ్చికి వైద్యం చేసింది ఆ వైద్యురాలు. ప్రేమించాలంటూ డాక్టరమ్మని వేధించాడు ఆ రోగి. కాఫీ తాగుతూ కబుర్లు చెప్పుకుందాం హోటల్‌కు తనతో రమ్మంటాడు. లంచ్‌కు కెళదామని.. డిన్నర్‌కు రమ్మంటూ వేధించాడు. ఫోన్ నంబర్‌ని బ్లాక్ చేస్తే.. వేర్వేరు నంబర్ల నుంచి ఫోన్లు చేసి సతాయిస్తున్నాడు. ఇంటి ముందుకొచ్చి మరీ వేధిస్తుండటంతో విసిగిపోయిన ఆ వైద్యురాలు ఎస్.ఆర్.నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్ఆర్‌నగర్‌లో నివాసం ఉండే ఓ వైద్యురాలు కూకట్‌పల్లిలోని ప్రైవేటు దవాఖానలో పనిచేస్తున్నది. రెండేళ్ల కిందట మెహిదీపట్నంకి చెందిన ఓ వ్యక్తి(30) మానసిక రుగ్మతలతో ఆసుపత్రికి వచ్చాడు.అతడిని పరీక్షించగా.. అతడికి ఉన్న రోగాన్ని వైద్య పరిభాషలో స్కిజో ఫర్నియాగా గుర్తించి నిర్ధారించారు. పలుమార్లు చికిత్స కోసం దవాఖానకు వెళ్లాడతను. గతేడాది నవంబర్ నుంచి మానసిక రోగి ప్రవర్తనలో మార్పులొచ్చాయి. కాఫీ కెళ్లి కబుర్లు చెప్పుకుందాం రమ్మంటాడు. కలిసి లంచ్.. డిన్నర్ కు హోటల్‌కు వెళదామంటాడు. దాంతో ఆ రోగికి చికిత్స చేసేందుకు పురుష వైద్యుడికి సిఫార్సు చేసింది ఆ వైద్యురాలు. ఫోన్ నంబర్ కనుక్కుని అర్ధరాత్రి, తెల్లవారు జామున ఫోన్లు చేస్తూ ఆ డాక్టర్‌కు నిద్ర లేకుండా చేస్తున్నాడు. ఫోన్ నంబర్‌ని బ్లాక్ చేస్తే వేర్వేరు నంబర్లతో ఫోన్లు చేస్తున్నాడు. మాట్లాడకపోవడంతో ఇంటి ముందుకొచ్చి మరీ వేధిస్తున్నాడు. ఆమె కుటుంబసభ్యులు పలుమార్లు అతడిని వారించినా వినిపించుకోవడం లేదు. అతడి వేధింపులపై విసిగిపోయిన బాధిత వైద్యురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఔటర్‌పై కార్ రేసింగ్‌లు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 9:అర్ధరాత్రి ఔటర్ రింగ్ రోడ్డుపై రెచ్చిపోయిన యువకులు లగ్జరీ కార్లను గింగిరాలు తిప్పుతూ కొంతమంది యువకులు రేసింగ్‌లు నిర్వహిస్తూ సీసీ కెమెరాలకు చిక్కిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన ప్రకారం.. శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తొండుపల్లి టోల్‌గేట్ నుంచి పెద్దగోల్కొండ మధ్యలో ఆదివారం తెల్లవారుజామున కార్లను గింగిరాలుగా నడిరోడ్డులో తిప్పుతూ వాహనాదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన యువకుల తీరు సీసీ కెమెరాలలో రికార్డు అయినట్లు గుర్తించినట్లు చెప్పారు. సీసీ ఫుటేజీ ఆధారంగా సదరు కార్లను గింగిరాలు తిప్పిన యువకులను అదుపులోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

మలక్ పేట, ఫిబ్రవరి 9: వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందిన ఘటన చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. అక్బర్‌బాగ్‌కు చెందిన మహమూద్ ఖాన్(60) కుటుంబ కలహాల నేపథ్యంలో కొంత కాలంగా నల్గొండ చౌరస్తాలోని ఫుట్‌పాత్‌పై నివసిస్తున్నాడు. ఆదివారం అర్ధరాత్రి చాదర్‌ఘాట్ చమాన్ వద్ద నడుచుకుంటూ రోడ్డు దాటుతుండగా వేగంగా దూసుకు వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఉస్మానియాలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో..

చంచల్‌గూడ ఫతేఖాన్ మైదాన్‌కు చెందిన సయ్యద్ నుస్రత్(48) వృత్తిరీత్యా లేబర్. కాగా ఆదివారం ఉదయం ఎల్బీనగర్‌లో స్టీల్ అన్లోడ్ చేసేందుకు బయలుదేరిన ఆయన మలక్‌పేట గంజ్ వద్ద పిల్లర్ నంబర్ 1432– 143 పిల్లల వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొనగా తలకు తీవ్ర రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

మహిళ గొలుసు స్నాచింగ్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 9:రోడ్డుమీద నడుచుకుంటూ వెళుతున్న మహిళ మెడలోంచి గొలుసు లాక్కెళ్లిన ఘటన బంజారా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని ఎన్ బీ నగర్ లో నివాసం ఉంటున్న వన్నేపాగ రాజేశ్వరి (28) రోడ్ నెంబర్ 12 లోని ఓ డెంటల్ ఆస్పత్రిలో హౌస్కీపింగ్ ఉద్యోగం చేస్తోంది. డ్యూటీ ముగించుకొని సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఇంటికి వెళ్తున్న క్రమంలో స్పైసీ సిక్స్ రెస్టారెంట్ వద్దకు రాగానే బైక్ మీద వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె మెడలోంచి రెండున్నర తులాల బంగారం గొలుసు లాక్కుని పారిపోయారు ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాలను రంగంలోకి దించిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

పుట్టింటికి పంపమన్నందుకు చంపేశాడు

- పంచాయితీ పెట్టిందని కోపం పెంచుకున్నాడు..
- మీర్‌పేట్ మాధవి హత్య కేసులో పలు ట్విస్టులు
- గురుమూర్తి రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు వెలుగులోకి..
- నిందితుడికి సహకరించిన మరో ముగ్గురిపై కేసు
- 25 మంది సాక్షులను విచారించిన పోలీసులు
- కోర్టులో తన వాదన తానే వినిపించుకుంటానన్న గురుమూర్తి

సిటీబ్యూరో/బడంగ్‌పేట, ఫిబ్రవరి 9(నమస్తే తెలంగాణ): తెలుగు రాష్ర్టాల్లో సంచలనం సృష్టించిన హైదరాబాద్ మీర్‌పేటలో భార్యను చంపి ముక్కలు ముక్కలు చేసిన గురుమూర్తి కేసుకు సంబంధించి సంచలనాత్మక విషయాలు వెలుగు చూస్తున్నాయి. నిందితుడు గురుమూర్తిని పోలీసులు విచారిస్తున్నారు. వెంకటమాధవి హత్య కేసులో నిందితుడైన ఆమె భర్త గురుమూర్తి రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. ఈ కేసులో ఇప్పటి వరకు మొత్తం 25మంది సాక్షులను పోలీసులు విచారించారు. మాధవి, గురుమూర్తి సొంతూరులో కూడా కొందరిని వీరిద్దరి గురించి అడిగారు. జిల్లెలగూడలో చుట్టుపక్కల వారి నుంచి వివరాలు సేకరించారు. ఈ రిమాండ్ రిపోర్టులో వారి ఇద్దరికి ఉన్న విభేదాల గురించి స్పష్టంగా ప్రస్తావించారు. మాధవిని గురుమూర్తి ఒక్కడే హత్య చేయలేదని, గురుమూర్తి తల్లి లక్ష్మమ్మ, చెల్లెలు సుజాత, తమ్ముడు కిరణ్‌లు సహకరించారని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. ఏ–1గా గురుమూర్తి, ఏ–2గా సుజాత, ఏ–3గా పుట్ట సుబ్బలక్ష్మమ్మ, ఏ–4గా పుట్ట కిరణ్‌లుగా వీరి పేర్లను చేర్చారు. గురుమూర్తి పోలీస్ కస్టడీలో ఉండగా, పరారీలో ఉన్న ముగ్గురి కోసం గాలిస్తున్నట్లుగా పోలీసులు చెబుతున్నారు. సాక్ష్యాలు మాయం చేసేందుకు వారు ప్రయత్నించారని, ముగ్గురిపై అభియోగం నమోదైంది. మరోవైపు కోర్టులో తన వాదన తానే వినిపించుకుంటానని గురుమూర్తి పోలీసులకు చెప్పినట్లు సమాచారం. మరింత సమాచారం కోసం గురుమూర్తికి పాలీగ్రాఫ్ టెస్టులు కూడా చేయించాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

రిపోర్టులో పేర్కొన్న అంశాలివే..!

గురుమూర్తి ఆర్మీలో పనిచేసి ప్రస్తుతం డీఆర్‌డీఓలో సెక్యూరిటీగా పని చేస్తున్నారు. ఆర్మీలో రిటైర్డైన తర్వాత జిల్లెలగూడలో నివాసముంటున్నారు. భార్యాభర్తలిద్దరిదీ ఒకే ఊరు. ఐదేళ్ల కిందట గురుమూర్తి కుటుంబానికి, మాధవి కుటుంబానికి మధ్య పెద్దఎత్తున గొడవలు జరిగి పెద్ద మనుషుల మధ్య పంచాయితీ పెట్టుకున్నారు. ఆ తర్వాత గురుమూర్తి అత్తగారింటికి వెళ్లలేదు.. భార్యను వెళ్లనివ్వలేదు. అయితే జనవరిలో సంక్రాంతి సందర్భంగా ఎప్పుడూ గురుమూర్తి ఇంటికే కాకుండా ఈసారి తన పుట్టింటికి తీసుకెళ్లాలంటూ మాధవి పట్టుబట్టింది. ప్రతీసారి ఏ పండుగ వచ్చినా గురుమూర్తి దంపతులు తమ ఇంటికే వెళ్తుండేవారు. పుట్టింటికి పోతానంటూ మాధవి గొడవ పడుతుండటంతో ఆమెను ఎలాగైనా అడ్డుతొలగించుకోవాలని గురుమూర్తి భావించాడు. పక్కాప్లాన్‌తో పిల్లలను జనవరి 15వ తేదీన తన చెల్లెలి ఇంటి వద్ద వదిలేసి భార్యని ఇంటికి తీసుకొచ్చాడు. ఈసారి తన పుట్టింటికి తీసుకెళ్లమని అడిగింది. అదే విషయంపై జనవరి 16న ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆ కోపంతో ఆమెను గోడకేసి కొట్టి గొంతు నులిమి హత్య చేశాడని పోలీసులు రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. చనిపోయినట్లు ఆధారాలు లభించకుంటే నమ్ముతారని భావించిన గురుమూర్తి చనిపోయిన మాధవి మృతదేహన్ని ముక్కలుగా మొత్తం 70 భాగాలుగా నరికేశాడు. కుక్కర్‌లో పెట్టి ఉడికించాడు. మాంసం ఒక బకెట్‌లో వేసి పెద్ద చెరువులో పడేశాడు. ఆ తర్వాత మీ అమ్మాయి కనిపించడం లేదంటూ గురుమూర్తి మాధవి తండ్రికి ఫోన్ చేసి చెప్పాడు. మాధవి తల్లి మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత సీసీ ఫుటేజ్‌లో మాధవి, గురుమూర్తి కదలికలను గమనించిన పోలీసులు అనుమానంతో గురుమూర్తిని విచారించారు. అదే సమయంలో మీ అమ్మాయిని నేనే చంపానంటూ గురుమూర్తి మాధవి తండ్రికి చెప్పారు. దీంతో గురుమూర్తిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించగా హత్య చేసిన విధానాన్ని చెప్పారు. పోలీసులు పది రోజుల పాటు మృత దేహం కోసం పెద్ద చెరువులో వెతికించారు. చివరకు మాంసం పడేసిన బకెట్ వారికి లభ్యమైంది. ఇంటి చుట్టుపక్కల వారి సాక్ష్యాలు సేకరించగా హత్య జరిగిన మరుసటిరోజు గురుమూర్తి ఇంటినుంచి కమురు వాసన వచ్చిందని, ఇదేంటని అడిగితే మాంసం వండుతున్నానని చెప్పారని పెంట్‌హౌజ్‌లో ఉండే మహిళ చెప్పింది. నిందితుని ఇంటి నుంచి కత్తి, రంపం, స్టవ్, పినాయిల్ సీసాలు, ఖాళీ పెయింట్‌బకెట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అసెట్ రికవరీ శాఖ

249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ.

మెయిల్ ఐడి: ubin0556009@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

{సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}

దిగువ సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ శాఖ, 249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్-500038 యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 1,54,70,847.21 (ఒక కోటి యాభై నాలుగు లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల నలభై ఏడు రూపాయల ఇరవై ఒక్క పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీత: 1. మెస్సర్స్ రాజవంశీ ప్రాజెక్ట్స్** ప్లాట్ నెం.449, వెంకటరమణ కాలనీ, గోకుల్ ప్లాట్స్, KPHB కాలనీ, హైదరాబాద్-500072, **గ్యారంటార్ కమ్ మేనేజింగ్ పార్ట్‌నర్: 2. శ్రీ రుద్రరాజు ప్రసాద రాజు తండ్రి రామచంద్ర రాజు**, ప్లాట్ నెం.1768, వెంకటరమణ కాలనీ, 9వ ఫేజ్ సమీపాన, KPHB కాలనీ, హైదరాబాద్-500085, **గ్యారంటార్ కమ్ పార్ట్‌నర్: 3. శ్రీ రుద్రరాజు పృధ్వి రాజు తండ్రి రుద్రరాజు ప్రసాద రాజు**, ప్లాట్ నెం.1768, వెంకటరమణ కాలనీ, 9వ ఫేజ్ సమీపాన, KPHB కాలనీ, హైదరాబాద్-500085, **తనఖాదారు: 4. శ్రీమతి రుద్రరాజు లక్ష్మీ భర్త రుద్రరాజు ప్రసాద రాజు**, ప్లాట్ నెం.1768, వెంకటరమణ కాలనీ, 9వ ఫేజ్ సమీపాన, KPHB కాలనీ, హైదరాబాద్-500085 వారిని కోరుతూ 20.03.2024 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **05 ఫిబ్రవరి 2025**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 31.12.2024 నాటికి **రూ. 1,72,16,363.90 (ఒక కోటి డెబ్బై రెండు లక్షల పదహారు వేల మూడు వందల అరవై మూడు రూపాయల తొంభై పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు కలిపి సదరు మొత్తం కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

సేల్ డీడ్ నెం.9651/2015 ప్రకారం, శ్రీమతి ఆర్.లక్ష్మీకు చెందిన, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి సర్కిల్, GHMC పరిధిలో, శేరిలింగంపల్లి మండలం, హఫీజ్‌పేట్ గ్రామం, వెంకటరమణ కాలనీ వద్ద గల సర్వే నెం.78లో స్టిల్ట్ ఫ్లోర్‌లో పార్కింగ్ స్పేస్ 2000 చ.అ. మరియు 10000 చ.అ. బిల్టప్ ఏరియా (5 అంతస్తులు కలిగినది, ఒక్కొక్క అంతస్తు 2000 చ.అ.)తో 250 చ.గజాలు లేదా 209 చ.మీటర్లు విస్తీర్ణం, ప్లాట్ నెం.449పై నెం.4-55 కలిగిన ఇల్లు యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: 25' వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.442, తూర్పు: ప్లాట్ నెం.450, పడమర: ప్లాట్ నెం.448.

తేది: 05.02.2025
ప్రదేశం: హైదరాబాద్

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా